క్లుప్తంగా

స్నేహితుల దాతృత్వం



ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెంకు చెందిన మొలుగూరి వెంకటేశ్వర్లు రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమై చికిత్స పొందుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్నాడు. దీంతో 2001లో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో తనతో పాటు పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు మంగళవారం రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మిత్రులు షేక్ జానీబాబా, సిరికొండ నాగేశ్వరరావు, చిర్ర నాగరాజు, అనంతుల శ్రీను, వల్లోజు ఉపేందర్, వీరబోయిన సింహాద్రి, ఆదినారాయణ, మహబూబ్ అలీ, మూబీన్, అనీల్, నరేష్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లిలో గల అంగన్‌వాడీ కేంద్రంలో సామాజిక విజ్ఞాన కళాశాల సైఫాబాద్‌కు చెందిన బీఎస్సీ విద్యార్థులు ప్రజలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 'పోషకాహారాలు–వాటి ప్రాముఖ్యత'పై కేవీకే శాస్త్రవేత్త, హోం సైంటిస్ట్ సుగంధీని వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అనిత, స్థానికులు దివ్య, మౌనిక, ఉమ, శైలజ, నాగమణి, కావ్య, భవాని, నాగమ్మ, రావెఫ్ విద్యార్థినులు శ్వేత, స్నేహ, మధుమిత, రజిత, నాజ్మీన్, పుష్ప తదితరులు ఉన్నారు.

మదర్ థెరిస్సాకు నివాళి

హుజూర్‌నగర్ : పట్టణంలో డీఎస్‌ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం మదర్ థెరిస్సా వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనులు పూర్తిచేయాలి

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని పాత నేరేడుచర్ల, జాన్‌పహాడ్ రోడ్ల విస్తరణలో భాగంగా డ్రెయినేజీ నిర్మాణం కోసం తవ్విన కాలువలు పూర్తి చేయకపోవడంతో ప్రమాదకరంగా ఉన్నాయని, వెంటనే పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు డి.ధనుంజయ నాయుడు అన్నారు. నేరేడుచర్లలోని సరస్వతి శిశు మందిర్ వద్ద ఆరు మాసాల క్రితం తవ్విన కాలువను మంగళవారం పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను తదితరులు ఉన్నారు.

వర్షంతో మెట్ట పంటలకు ఊరట

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మంగళవారం రోజంతా వర్షం కురిసింది. దీంతో పలు గ్రామాల్లో వీధులు జలమయమయ్యాయి. మండల వ్యాప్తంగా సాగు చేసిన మెట్ట పంటలు పత్తి, కంది, మినుము, వరి, ఇంకా నిమ్మ, మామిడి, పంటలకు ఊరట లభించింది. దీంతో మండల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

క్రాప్ లోన్ రెన్యువల్ చేసుకోవాలి

మోతె : మండలంలోని సర్వారంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యత్వం ఉన్న రైతులు సూర్యాపేటలోని ఉమ్మడి జిల్లా కోఆపరేటీవ్ బ్యాంక్‌లో తమ క్రాప్ లోన్ రెన్యువల్ చేసుకొని రుణ మాఫీ నగదు పొందాలని సర్వారం సొసైటీ చైర్మన్ ముప్పాని శ్రీధర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా సిరికొండ పీఏసీఎస్‌లో క్రాప్ లోన్ రెన్యువల్ చేసుకొని రుణమాఫీ డబ్బులు పొందాలని సొసైటీ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

హెచ్‌ఐవీపై అవగాహన కల్పించాలి



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

మునగాల : ప్రతిఒక్కరూ హెచ్‌ఐవీపై అవగాహన కలిగి ఉండాలని, వైద్యసిబ్బంది వ్యాధి పట్ల అవగాహన కల్పించాలని తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత హెచ్‌ఐవీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తహసీల్దార్ ప్రారంభించి అనంతరం హెచ్‌ఐవీ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా సూపర్‌వైజర్ టి.సుజాత, నాగలక్ష్మి, సుజాత, కవిత, హెల్త్ అసిస్టెంట్ సురేష్, లక్ష్మణ్, యువకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు.. సమాజ నిర్మాతలు



కోదాడ : సీసీరెడ్డి పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, తదితరులు



హుజూర్‌నగర్ : సన్మానం పొందిన ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులతో ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, తదితరులు



కోదాడరూరల్ : రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం

కోదాడ : ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని, వారిని సన్మానించుకోవడం గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కోదాడలోని సీసీరెడ్డి పాఠశాలలో చింత చంద్రారెడ్డి– వెంకట్రావమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్, ఎంపీపీ చింత కవిత, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఆదర్శం

హుజూర్‌నగర్ : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు పనిచేయాలని ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని రిటైర్డు ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు నారాయణ రఘునాథ్, అంకతి లక్ష్మీనారాయణ, పశ్య నారాయణరెడ్డి, కేవీఎన్ మూర్తి, ఓరుగంటి నరసయ్య, ఉపాధ్యాయులు ఎ.అశోక్, ఎం.అనితలను శాలువాలు, పూలమాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా, రష్యా రాయబారిగా సేవలందించి ఎంతో మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. అనంతరం పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓను సత్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎంఎస్ఎన్ రాజు, ఎ.అప్పయ్య, మొయినొద్దీన్, ఎస్.వీరారెడ్డి, వి.నరసయ్య, పి.చంద్రశేఖర్, చంద్రయ్య, లక్ష్మయ్య, లలిత, సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు.. సమాజ మార్గ నిర్దేశకులు

కోదాడరూరల్ : సమాజ మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులని, విద్యార్థులకు విలువలతో కూడిన విద్య నందించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతరామయ్య అన్నారు. మంగళవారం స్థానిక పెన్షనర్ భవన్‌లో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని నిష్ణాతులైన ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులను, ఉద్యోగులను సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాస రావు, జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, బొల్లు రాంబాబు, లక్ష్మీనర్సయ్య, రఘుప్రసాద్, భ్రమరాంభ, నరసయ్య ఉన్నారు.



మఠంపల్లి : పీఈటీ సీతారామిరెడ్డిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, పీఈటీలు

చిలుకూరు : మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మిట్స్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను, అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. వైస్ ప్రిన్సిపాల్ ఎం.వసంత, ఉపాధ్యాయులు రేణుక, రవికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడులో గల సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ప్రిన్సిపాల్ సిస్టర్ అనూష, ఫాదర్స్ జోనేష్, జోసెఫ్ సిస్టర్స్ జైమోల్, సుజిత, ఉపాధ్యాయులు అరుణ, వీరస్వామి, జ్యోతి, ఉపేందర్‌చారి, కిరణ్, జరీనా, ఝాన్సీ, మౌనిక, స్వామి, మమత, లక్ష్మి, గురుస్వామి, నాగరాజు విద్యార్థులు ఉన్నారు.



మోతె : రావిపహాడ్‌లోని ప్రభుత్వ పాఠశాలలో..

ఉత్తమ ఉపాధ్యాయ దంపతులకు సన్మానం

హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన ఉపాధ్యాయ దంపతులు అబ్దుల్ లతీఫ్, జానీబేగంలు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. అబ్దుల్ లతీఫ్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెచ్‌ఎంగా పనిచేస్తున్నారు. జానీబేగం ఎల్‌పీహెచ్ యూపీఎస్ శ్రీనివాసపురం కాగా ప్రస్తుతం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో హిందీ పండిట్‌గా పనిచేస్తున్నారు. దంపతులిద్దరూ ఒకేసారి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడంతో స్థానికులు వారిని సన్మానించి అభినందనలు తెలిపారు.

మఠంపల్లి : మండల కేంద్రంలో గురుపూజోత్సవాన్ని మంగళవారం ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీడీ నాగమణి, రిటైర్డ్ పీఈటీ బాల్‌రెడ్డి, హెచ్‌ఎమ్ కీతా శ్రీనివాసరావు, పీఈటీలు మైసయ్యగౌడ్, ముక్కంటి, వీరస్వామి, సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : ఉత్తమ ఉపాధ్యాయ దంపతులను సన్మానిస్తున్న స్థానికులు

పాలకవీడు : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని కేజీబీవీ, వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులను స్థానిక యువత ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెరుమాళ్ల సతీష్, చిట్టిబాబు, విజయ్, సైదులు, నాగరాజు, బన్నీ, నవీన్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రిటైర్డ్ ఎంఈఓ ఎంటీ దేవదానం, రిటైర్డ్ ఉపాధ్యాయులు కేవీఎస్‌మూర్తిలను హుజూర్‌నగర్‌లో ఎస్‌బీఐ మేనేజర్ హరిజోత్ కౌర్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎఫ్ఓ రాకేష్, మనోజ్, యోగి, అచ్చయ్య, కృష్ణ, రాము, వెంకీ, తదితరులు పాల్గొన్నారు.

మోతె : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉత్తమ ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. రావిపహాడ్ పాఠశాల ఉపాధ్యాయులు పాపిరెడ్డి, రమేష్, శ్రీధర్ విద్యార్థులు పాల్గొన్నారు.



చిలుకూరు : మిట్స్ కళాశాలలో..



నేరేడుచర్ల : కృష్ణవేణి పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



నడిగూడెం : బాలికల గురుకుల పాఠశాలలో..



గరిడేపల్లి : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఫాదర్స్ జోనేష్, జోసఫ్, తదితరులు



చిలుకూరు : రామాపురం జెడ్పీహెచ్ఎస్‌లో..



పాలకవీడు : కేజీబీవీలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న యువకులు

బీజేపీ కోదాడ ఎమ్మెల్యే టికెట్‌కు ప్రమీల దరఖాస్తు



బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు అందజేస్తున్న ప్రమీల

కోదాడ : భారతీయ జనతా పార్టీ కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి మంగళవారం హైదరాబాద్‌లో తాను దరఖాస్తు చేసుకున్నట్లు కోదాడకు చెందిన బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చలిగంటి ప్రమీల ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన తాను పార్టీలో నిస్వార్థంగా పని చేస్తున్నందున తనకు అవకాశం ఇవ్వాలని పార్టీ పెద్దలను కోరినట్లు ఆమె తెలిపారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా ఒక్క అవకాశం ఇవ్వండి

పాలకవీడు : హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఒక్క అవకాశం ఇవ్వాలని మండలంలోని కల్మెట్ తండాకు చెందిన బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు బాల్‌సన్ నాయక్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కార్యాలయ సెక్రటరీ దాసరి మల్లేషంకు దరఖాస్తు అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్‌నగర్ జనరల్ స్థానం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా తన పేరును ప్రకటించాలని పార్టీ పెద్దలను కోరినట్లు తెలిపారు.

కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

నడిగూడెం : రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం నడిగూడెం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత 10 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం తహసీల్దార్ టి.నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కాసాని రాంబాబు, అనిల్, రమేష్, వెంకన్న పాల్గొన్నారు.

కుటుంబానికి చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న శ్రీనివాస్

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన పంగా కొండలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో మంగళవారం మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కుక్కల మధు, అర్జున్, వీరబాబు, నరసింహారావు, సైదులు, సీతయ్య, సుక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

● ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

గరిడేపల్లి : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గానుగుబండ గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 40 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం తన నిధుల నుంచి రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన పల్లె పకృతి వనం పెన్సింగ్ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆరే శ్రీరామ రక్ష అని అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో మత్స్య పారిశ్రామిక సంఘం మాజీ చైర్మన్ తిరుపతయ్య, నాగేశ్వర్‌రావు, కృష్ణకుమారి, జొన్నలగడ్డ పుల్లయ్య, అనసూర్య, నాగేశ్వర్‌రావు, సరిత, మహేష్, శిరీష, మహేందర్, మమత, ఈదా గోపి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణా నాయక్, సర్పంచ్ పంగ వీరస్వామి, గుత్తికొండ వెంకటరమణారెడ్డి, కొత్త సతీష్‌రెడ్డి, నాగుల్‌మీరా, ఆంజనేయులు, రామకృష్ణారెడ్డి, హుస్సేన్, గురువయ్య తదితరులు ఉన్నారు.



గానుగుబండలో పార్టీలో చేరుతున్న వారికి గులాబీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



నడిగూడెం : శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఉట్టి కొట్టి అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బుస్సా సులోచన, ఉపాధ్యాయులు సైదులు, వీరయ్య, హర్ష, లక్ష్మి, వైదేహి, రమ్య, స్రవంతి, హనీఫా, పాల్గొన్నారు.

పేదింటి బిడ్డకు ఎంబీబీఎస్ సీటు



సింధూజ

కోదాడరూరల్ : మండలంలోని కాపుగల్లుకు చెందిన ఆంబోజి సింధూజ నీట్‌లో 442 మార్కులు సాధించి ఎస్సీ కేటగిరిలో ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఆమె ఖమ్మంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. కాగా సింధూజా తండ్రి వెంకటేశ్వర్లు స్థానికంగా ట్యూషన్ పాయింట్ నడిపిస్తుంటాడు. తల్లి గృహిణి. నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటు సాధించిన సింధుజాను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో కిరణ్, మాధవరావు, జయరాజు, బోస్‌బాబు ఉన్నారు.

ఓపెన్ కేటగిరీలో లోహిత్యాకు..

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలం దొండపాడుకు చెందిన ఇందూరి లక్ష్మి– నాగిరెడ్డిల కూతురు ఇందూరి లోహిత్యా నీట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో 457 మార్కులతో ఓపెన్ కేటగిరిలో వరంగల్‌లోని ప్రతిమ రిలీఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఉచిత ఎంబీబీఎస్ సీటు సాధించింది. లోహిత్యా 10 వరకు కోదాడలో చదివి పదిలో 10 జీపీఏ సాధించింది. హైదరాబాద్‌లో ఇంటర్ చదివి 980 మార్కులు సాధించింది. ఎంబీబీఎస్ సీటు సాధించడంతో గ్రామస్తులు ఆమెను అభినందించారు.

సీపీఎం మోతె గ్రామ కార్యదర్శిగా దోసపాటి శ్రీను

మోతె : సీపీఎం మోతె గ్రామ శాఖ కార్యదర్శిగా దోసపాటి పెద్ద శ్రీను ఎన్నికయ్యారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. పార్టీ మండల కార్యదర్శి ముల్కూరి గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు గర్వకారణం



లక్ష్మణ్‌కు మెమొంటో అందజేస్తున్న తేజ పాఠశాల నిర్వాహకులు

కోదాడరూరల్ : కోదాడలోని తేజ పాఠశాల పూర్వ విద్యార్థి దొంగరి లక్ష్మణ్ ఇండియన్ సివిల్ సర్వీసెస్ పరీక్ష ద్వారా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (భారతీయ క్రీడా సాధికారత సంస్థ)లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉద్యోగం సాధించి కలకత్తాలో విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం పట్టణ పరిధిలోని కేఎల్‌ఆర్‌లో గల తేజ విద్యాలయంలో అతన్ని ఘనంగా సన్మానించారు. పాఠశాల మార్గదర్శకులు సోమిరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థి ఉన్నత స్థానంలో ఉన్నందుకు గర్వకారణంగా ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్, రామ్మూర్తి తదితరులు ఉన్నారు.

యశ్వంత్‌కు సన్మానం

నడిగూడెం : మండల పరిధిలోని రత్నవరంనకు చెందిన కాసాని శ్రీనివాసరావు, పద్మ దంపతుల కుమారుడు యశ్వంత్ ఇటీవల ఎంబీబీఎస్ చదువు పూర్తి చేశాడు. దీంతో మంగళవారం జీఎస్సీ విక్టరీ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్‌గౌడ్ యశ్వంత్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఇన్‌చార్జ్ నందిగామ రామారావు, సీతారాములు, పోలంపల్లి వెంకటేశ్వర్లు, ఏజికల్, ఎరగాని లింగయ్య, వీరబాబు, పాల్గొన్నారు.

విద్యార్థులకు బంగారు పతకాలు

కోదాడ : క్రమ శిక్షణతో కష్టపడి చదివే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటున్నారని, వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందని అమృత రామానుజం ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి శేషప్రసాద్ అన్నారు. కోదాడలోని కేఆర్‌ఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన ఏడుగురు విద్యార్థులకు అమృత రామానుజం ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం బంగారు పతకాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేఆర్‌ఆర్ కళాశాలలో అనేక సంవత్సరాలు అధ్యాపకుడిగా పనిచేసిన తన తండ్రి రామానుజరావు పేరుతో బంగారు పతకాలు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాపోలు శ్రీనివాస రావు, మంత్రి ప్రగడ శ్రీధర్, కొమరగిరి రంగారావు, యశ్వంత్ అధ్యాపకులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, గురవయ్య, బషీరున్నీషాబేగం, జోత్స్న, ప్రభాకర్‌రెడ్డి, యాదగిరి, లక్ష్మీనారాయణ, రాజేష్, బలభీమరావు, తిరుమల, రత్నకుమారి, రమేష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం

కోదాడ : ప్రతిభ చూపిన విద్యార్థులను దాతలు ప్రోత్సహించడం అభినందనీయమని కేఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.నాగు అన్నారు. కేఆర్‌ఆర్ కళాశాలలో చదివి వివిధ గ్రూపులలో అగ్రస్థానంలో నిలిచిన 15 మంది విద్యార్థులకు మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని దాతల కమిటీ ఆధ్వర్యంలో బంగారు పతకాలు అందించారు. ఈ సందర్భంగా దాతల కమిటీ అధ్యక్షుడు, మాజీ ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలపాలని కోరారు. అనంతరం కళాశాల అధ్యాపకులు శంకర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గోల్డ్‌మెడల్స్ పొందిన విద్యార్థులతో అమృత రామానుజ ట్రస్ట్ నిర్వాహకులు, అధ్యాపకులు



విద్యార్థులకు బంగారు పతకాలు అందిస్తున్న మాజీ ప్రిన్సిపాల్ శంకర్

ధరలను నియంత్రించడంలో విఫలం

మఠంపల్లి : పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం ఆ పార్టీ నాయకులు మఠంపల్లిలోని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసరాల ధరల పెరుగుదలను నియంత్రించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాండునాయక్, బాలునాయక్, జగన్‌మోహన్‌రెడ్డి, రన్మియా, శంభయ్య, రాము, వినోదు, సీపీఐ మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

మోతె : పెంచిన ధరలు నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు ఆరోపించారు. మంగళవారం మోతె మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించకపోతే సీపీఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



మఠంపల్లి : తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు